


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం 12, ఆగస్టు 2024 పేజీలు : 4


# కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి..

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీల మూడో రోజు సందర్భంగా ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కళలను ఇంత అద్భుతమైన స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడం చాలా అభినందనీయమని అన్నారు. ఇక్కడ స్థానిక కళా పోషకులు ఇటువంటి కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను అందించాలని కోరారు.ఏడు సంవత్సరాలుగా ఇంతటిస్తాయి కార్యక్రమాన్ని భుజాన వేసుకుని నడిపిస్తున్న అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ సుబ్రహ్మణ్య కుమార్, అదేవిధంగా ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంస్థలు అభినందనీయులని అభివర్ణించారు. కళలకు సంబంధించిన అవసరాలు సౌకర్యాలు ఏమైనా ఉన్నా

మిగతా2 లో..



# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

## డిప్యూటీ సీఎం భట్టి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లితో కలిసి బౌద్ధ స్థూపం పరిశీలన...



ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నేలకొండపల్లి మండలంలోని బౌద్ధ స్థూపాన్ని, అక్కడ జరుగుతున్న

మిగతా2 లో..



## ఔట్ సోర్సింగ్ జీవితాలు

# అగమ్యగోచరం

- గురుకులాల సాఫల్యతలో ఔట్ సోర్సింగ్ కీలకం
- రోడ్డున పడ్డ కుటుంబాలు
- ఔట్ సోర్సింగ్ అధ్యాపక సిబ్బందిని ఆదుకోండి

2లో..






ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను నిర్వహించేందుకు తమ వంతు కృషిగా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రమోషన్లు ఇవ్వడం ప్రారంభించింది అయితే ఈ ప్రక్రియ కొందరికి వరం లా మారితే మరికొందరికి శాపంగా మారింది.ముఖ్యంగా ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు చేస్తున్న వందలాది బోదన సిబ్బంది ఇప్పుడు ప్రభుత్వం నియమిస్తున్నకొత్త ఉద్యోగాల కారణంగా తమ ఉద్యోగాలను కోల్పోయారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్య తీర్చేందుకు కొత్త ఉద్యోగాలను సృష్టించక పోవడం, పైగా పాత ఉద్యోగాలను నింపే ప్రక్రియలో భాగంగా ప్రమోషన్లు ఇవ్వడం, బదిలీలు చేయడం లాంటి చర్యలకు కు శ్రీకారం చుట్టడం తో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడుతున్నారనే విషయాన్ని విస్మరించింది. ప్రైవేట్ ఉద్యోగులను తీసేసి ఆస్థానంలో కొత్త ప్రభుత్వ ఉద్యోగులను నియమించడంతో ఒకరిని తీసేసి మరొకరిని ఉద్యోగం ఇవ్వడం లా మారింది.

● సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

# తీరనున్న రైతుల చిరకాల వాంఛ..!

- సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్‌లను ఆగస్టు 15న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..

2లో..



# తీరనున్న రైతుల చిరకాల వాంఛ..!

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మంజిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు 15న జరిగే వ్యవసాయ రైతు సదస్సు బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల రైతుల చిరకాల వాంఛ తీరుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయుకట్టకు చేరనున్నాయి. అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూపొందించబడింది. గత ప్రభుత్వం అప్పటి 2400 కోట్ల ప్రాజెక్టు ను 18 వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయింది. ఇరిగేషన్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. ప్రజల టాక్స్ తో కట్టిన ప్రాజెక్టులలో నిధుల దుర్వినియోగం చేసింది.సీతారామ ప్రాజెక్టు కు రాజీవ్ కెనాల్ అనే నామకరణం చేయనున్నాం. రాబోయే రెండేళ్లలో గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో గీతలు గిసింది. రాబోయే రెండేళ్లలో ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రాజెక్టు పూర్తి చేస్తున్నాం.గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వం తలా తోక తెలియకుండా కుక్క గోతులు చేసింది. 8 వేలు కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టు ను అస్తవ్యస్తంగా చేసింది.బేషజాలతో గోదావరి ప్రాజెక్టు ను ఎటువంటి చట్ట అనుమతులు లేకుండా చేసింది.67 టీఎంసీల లభ్యతకు ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అనుమతులు తీసుకువచ్చినది. గత ప్రభుత్వం ఏడు లక్షల పద్దెనిమిది వేల కోట్లు అప్పులు చేసింది. అప్పులు ఉన్నా ఇబ్బందులు ఎదురవుతున్నా



చిత్తశుద్ధి తో హామీలు అమలు చేస్తున్నాం.రైతాంగం కు రూపాయి నుండి లక్ష వరకూ రుణమాఫీ అయింది..ఈ నెల 15న వైరాలో జరిగే రైతు సదస్సులో లక్షన్నర నుండి రెండు లక్షల వరకూ మాఫీ జరుగుతున్నది.నలబై రోజుల్లో రెండు లక్షలు రూపాయలు చేసి చూపెడతాం.పేదల భూములు ధరణి పేరుతో దొరలు దోచుకున్నారు.గత రెవిన్యూ చట్టాన్ని సవరించి ప్రజల మధ్యకు కొత్త రెవిన్యూ చట్టం మీ ముందుకు తెచ్చాము.80 వేలు పుస్తకాలు చదివిన మేధావి మంచి చెబితే మేము స్వాగతిస్తాం. ఎల్ ఆర్ యస్ విషయంలో సామాన్యులకు ఇబ్బంది లేకుండా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నాం. ఎల్ ఆర్ యస్ లో 25 లక్షల అప్లికేషన్ లు పెండింగ్ లో ఉన్నాయి. రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తామని తెలిపారు.ఆగష్టు 15న సీఎం రేవంత్ రెడ్డి సీతారామ లిఫె ఇరిగేషన్ ప్రాజెక్టు మూడు పంపింగ్ లు అన్ చేస్తారు. ఆ రోజు చారిత్రాత్మక రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పది లక్షల ఎకరాలు సాగు అవుతుండగా గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కి ఎటువంటి అనుమతులు లేవు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత అనుమతులు తీసుకుని వచ్చాం. నెలాఖరులో గోదావరి కి కృష్ణా జలాలు 65టిఎంసిలు కేటాయింపు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కి చివరి భూములుసాగర్ నీళ్ళు రానీ సమయంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తీసుకుని వచ్చి ఎన్మార్ ఎన్ఎస్ పి కి అనుసంధానం చేసి లక్షా 70 వేల సాగునీరు అందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి..

(మొదటి పేజీ తరువాయి)

వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కారం చేస్తామని మాటిచ్చారు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని రేపు మీ కళారంగానికి సంబంధించిన జూపల్లి గారు ఖమ్మం వస్తున్నారని వారితోలి చర్చించిలి ఈ సమస్యలన్నిటిని పరిష్కారంలోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు ఇటువంటి కార్యక్రమాలు మన ఖమ్మం గుమ్మంలో మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు .రంగస్థల సీనియర్ కళాకారులు నటులు వందల మంది కళాకారులకు అండగా నిలిచిన పూతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ కి సన్మానం నిర్వహించారు. పొంగులేటి శాలువా కప్పి, దండ వేసి మెమొంటో అందించి "స్తంభాద్రి"అవార్డును ప్రధానం చేసి సన్మానించారు . కృష్ణ ప్రసాద్ గురించి వారి కళల కృషి గురించి వివరించారు. కృష్ణ ప్రసాద్ గారి లాంటి కళాకారులు



ఉన్నారు కాబట్టే కళలు జీవం పోసుకుం టున్నాయని అన్నారు.దముందుగా ప్రదర్శించిన ఇంద్ర ప్రస్తావనం ప్రేక్షకులను కనువిప్పు కలిగించింది అనంతరంఈ సభకు మోటమర్రి జగన్మోహన్రావు అధ్యక్షత వహించగా కర్ణాటక కృష్ణ ఎండి జబ్బర్ దేవేంద్ర సదానందం తత్తర్లు పాల్గొన్నారు.

# బిరన్న గుడి నూతన నిర్మాణానికి భూమి పూజ





**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 11(అక్షరం న్యూస్):** ఆదివారం ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే బీరన్న దేవాలయా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన కురుమ సంఘం నాయకులు, భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి . బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిరన్న ఆలయానికి ఒక గుంట భూమి దానం చేసిన జంకిరి రవీందర్ కుటుంబ సభ్యులను ప్రేమ్ సాగర్ రెడ్డి సన్మానించి అభినందించారు సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున గొల్ల కురుమలు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మూల . ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఓజ్జ శ్రీనివాస్ వస్త్రం నాయక్ రాపర్తి మల్లేష్. మధుర్ కొమార్. శ్రీకాంత్ గౌడ్ ఈ రావెన నాగరాజ్ మిసర గడ్డా తిరుపతి ఎల్ల స్వామి నిఖిల్ కుమార్ కతులు తో పాటు గొల్ల కురుమ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ జీవితాలు అగమ్యగోచరం

(మొదటి పేజీ తరువాయి)

ఇది నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కాదు, ప్రబుత్వ నిర్ణయానికి పర్యవసానంగా కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఔట్ సోర్సింగ్ ద్వారా నిరుద్యోగులైన వారికి ప్రత్యామ్నాయం కూడ చూపలేక పోవడంతో ఒక్కసారిగా ఉన్నట్లుండి ఉద్యోగాలు కోల్పోవడం తో దైనందిన జీవితాల్లో పెద్ద మార్పు చోటు చేసుకుంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కారణంగా ఎన్నో కుటుంభాలు జీవనం సాగిస్తున్నాయి.అర్ధాంతరంగా ఉద్యోగాలు కోల్పోవడం తో వారి కుటుంభాల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారింధి. ఎన్నో ఏళ్ళుగా ఉద్యోగాలు చేస్తున్న వారిని ఉన్న ఫలంగా తీసివేయడం వీరి సేవలను కించ పరిచినట్లే. అధికార యంత్రాంగం ఓ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు తీరుస్తామని,ఉద్యోగాలు భర్తీ చేస్తుండటం, మరోవైపు ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు చేస్తున్న వారిని తీసివేయడం తో నిరుద్యోగ సమస్య తగ్గడం లేదు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వెట్టి చాకిరి చేయించుకుని ఇప్పుడు వారికి ఎలాంటి హామీ ఇవ్వకుండా తీసివేయడం ఎంతవరకు సబబు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రబుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకులాలు, వాటి సాఫల్యత వెనుక ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శ్రమ ఉందని విషయాన్ని కాదనలేము. ఇన్నాళ్ళు సగం జీతం తో అంకిత భావంగా పని చేసి, వ్యవస్థలను పటిష్టపరిచిన వారి శ్రమ ను ప్రబుత్వం గుర్తించక పోవడం విచారకర విషయం. ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా సేవలు అందించిన వారు ఒక్కసారిగా ఉద్యోగాలు కోల్పోయి,ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వారిని ప్రభుత్వం మానవతా దృక్పథం తో ఆదుకోవాలి. వీరి సేవలను ఉపయోగించు కోవాలి. ప్రభుత్వం నిరుద్యోగ సమస్య తీర్చేందుకు కొత్త ఉద్యోగాలు సృష్టించాలి. అంతే కానీ ఏళ్లుగా పనిచేస్తున్న వారిని తీసేసి వారి స్థానంలో కొత్త వారిని నియమించడం సమస్యకు పరిష్కారం కాధు. గురుకులాల సాఫల్యం,గురుకులాల పై విద్యార్థులకు నమ్మకం కలిగేలా విద్యార్థులకు దిశ చూపించిన ఈ ప్రైవేట్ అద్యపకులను సునాయసంగా తీసివేయడం నిజంగా విచారకరం. ప్రస్తుత పరిస్థితుల్లో గురుకులాలు సాఫల్యం పొందడానికి కేవలం ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్ పనితనమే. రేయింబవళ్ళు కష్టపడి గురుకులాల స్థాపనకై,మంచి ఫలితాల కోసం వీరు ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వం ఈ పాఠశాలలను ఏర్పరిచారే కానీ వీరి మనుగడ సఫలం కావడానికి ప్రైవేట్ టీచర్లు అధ్యాపక బృందమే ముఖ్య కారణం. ప్రభుత్వం వీరికి ప్రత్యామ్నాయ దారి చూపించాలి. వీరు చేసిన సేవలను,వీరి శ్రమను, ప్రభుత్వం గుర్తించాలి.ప్రత్యామ్నాయం చూపించే వరకు వీరిని వీధి ఉద్యోగాలను కంటిన్యూ చేయాలి. ఔట్ సోర్సింగ్ అధ్యాపక సిబ్బంది ను ఇంత సునాగంగా తీసివేయడం ఏమాత్రం సమంజసం కాదని అభిప్రాయాలను బహిర్గతం అవుతున్నాయి.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పనులను పరిశీలించనున్నారు. అనంతరం మంత్రి పొంగులేటి ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు, ఆరెకోడు తండాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే తల్లంపాడు నుంచి పైనంపల్లి వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులకు తల్లంపాడు వద్ద శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఉదయం 11.30గంటలకు టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ సీజన్ పంటల సాగుపై అదనపు కలెక్టర్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ సీఈవో, డీపీవో, డీ ఎల్ పీవో, ఇతర అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## నేడు ఉభయ జిల్లాల్లో ఖమ్మం ఏంపీ ఆర్ఆర్ఆర్ పర్యటన



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 11 (అక్షరంన్యూస్)ఖమ్మం:** జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత ఉదయం 8 గంటలకు నేలకొండపల్లి మండలంలోని బౌద్ధ స్తూపాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించనున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రి జూపల్లి తో కలిసి ఖమ్మం ఖిల్లాను సందర్శించనున్నారు. రోప్ వే ఏర్పాటుపై అధికారులతో మాట్లాడుతారు. ఆ తర్వాత వైరా, కిన్నెరసాని రిజర్వాయర్లను పరిశీలించనున్నారు. పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన పనులపై చర్చించనున్నారు.

## శీను బాబు పిఏ తండ్రి మృతి

**-సంతాపం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్, బాబు శీను బాబు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 11 అక్షరం న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు పిఏ దాడి మురళి తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా శీను బాబు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామానికి చెందిన దాడి పోశాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతన్ని కరీం నగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు చికిత్స పొందుతూ ఆయన ఆదివారం మృతి చెందారు. పోషాలు ఆర్థిక దేహాన్ని శీను బాబు పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే తన పిఏ అయినా దాడి మురళిని ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## నూతన ఎస్ఐగా చంద్రకుమార్ బాధ్యతలు స్వీకరణ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 11 అక్షరం న్యూస్:** రామగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పెట్టం చంద్రకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కాంత్రపు సందీప్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసుస్టేష నకు బదిలీపై వెళ్ళారు.

# ప్రజల జీవితాలు వారి కష్ట సుఖాలనుండే పాటలు పుడతాయి





**- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,**

**నాగర్ కర్నూల్ ఆగష్టు 11 (అక్షరం న్యూస్):** జీవితాలనుండే పాటపుడుతుందని మానవత్వం, సామాజిక దృక్పథం , సిద్దాంతం పాట లక్ష్యణాలని, పాట రాయాలనుకునేవారు వీటిని ఆచరించాలని ప్రముఖ కవి గాయకుడు శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ సూచించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా కల్వకోల్ మద్ధిలేటి అధ్యక్షతన పాట నిర్మాణం పై జరిగిన వర్క్ షాపులో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ పని పాటలనుండే శ్రమైక జీవితం నుండే పాటలు వస్తాయని ప్రజల జీవితాలతో పాటలు రచయితలు మమైకం కావాలని కోరారు. పల్లెల్లోనే ఎక్కువగా పాటలు వస్తాయని ప్రదానంగా కూలీలు రైతులు శ్రామికులు మహిళలు పలుకుబడులు పుడుతాయని అందుకు నిదర్శనం ప్రజాయుద్ధనౌక గద్దరన్న నే ఆయన పాటలను ఉదాహరణ పూర్వకంగా పాటలు పాడుతూ ఆయన పాటించిన ప్రమాణాలను సిద్ధాంతాన్ని జీవితాన్ని దేశపతి వివరించారు.

పాలమూరు మట్టిబిడ్డ పురుషోత్తం పౌరహక్కులకు ప్రాణం పోసిన నేత అన్నారు. వట్టికోట ఆళ్వారు స్వామి గూడ ఆంజన్న ప్రజాయుద్ధనౌక గద్దరన్నా వందనాలు అంటూ అమరులపై ప్రజాగీతాలాపించారు. ఒక పాట రాయాలంటే వెయ్యి పాటలను వినాలి ఆత్మలను పలికించే భాష కావాలని,కవి గాయకుల రక్తంలోనే శృతి జీర్ణం కావాలని మానవీయ స్పందన కావాలన్నారు. దాశరథి, గోరటివెంకన్న పాల్కుర్కి సోమన్న, పోతన,తెలంగాణ కవులు సుద్దాల హన్మంత్ మల్లావఝుల సదాశివుడు అనుసరించిన బాణీలను వారి కవిత్వాన్ని వివరిస్తూ పాడుతూ సభను రక్తికట్టించారు. ప్రతి గాయకుడు నిత్యవిద్యార్థిగా చైతన్యం కావాలని ఆద్యయనం పరిశీలన మహానుభావుల చరిత్రలను చదువాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ జానపద బాణీలు తెలంగాణ సాయుధపోరాటం కారంచేడు చుండూరు, పదిరికుప్పం వేంపేట తెలంగాణ మలిదశ ఉద్యమం, ప్రజానాట్యమండలి జననాట్యమండలి ఆయా కాలాలలో వచ్చిన ఉద్యమాలలోని కవులు, గాయకులు పాడిన పాటలను వివరిస్తూ వీటిని ప్రతిగాయకుడు అధ్యయనం చేయాలని, ప్రజలపక్షాన నిలబడి రాయాలని, దళిత బహుజన జీవితాలనుండే కవిత్వం పాటలు పుట్టాయని, పక్షి ధఃఖం నుండి శోకం పుట్టినట్టు ప్రజల ధఃఖం నుండి పాట పుట్టాలన్నారు.

- పాట ప్రపంచమంతా విస్తరించాలంటే ప్రజల బాణిలో పలుకుబడులకు దోసిలిపట్టాలి.
- కూలి తల్లుల భాషను ఆవిష్కరణ చేయాలి.
- తెలంగాణ యాసను పట్టుకోవాలి భాషా సులభంగా ఉండాలి
- బాణిలో బలంఉండాలి.
- పాటచరణాలు ఫిరంగులై మోగాలి.
- పాటకు కవిత్వం ప్రత్యేకత వున్నప్పుడే గాయకునిగా రానిస్తారని అని అన్నారు.

అమ్మ మీద పాట పాడుతూ అమ్మకు పురిటి నొప్పులుంటే, నాన్నకు పుడమి నొప్పులు అని పాడినప్పడు సభలో అందరు కంటతడి పెట్టారు.

గాయకులు తువ్వాల పాటలు కాకుండా గొంగడి పాటలు కావాలి.రాయలని అన్నారు.

పాట నిర్మాణ సూత్రాలు వస్తు విషయం, శిల్ప విషయం, అధ్యాయనాలను పరిశీలించాలని అన్నారు ప్రతి గాయకుడు సామాజిక బాధ్యత ఆచరణతో చైతన్యం కావాలని కోరారు.

ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ పసునూరి రవీందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత రంగస్థల కళాకారులు డి.రాములు, కవి సామాజిక ఉద్యమ కారులు ఎదిరెపల్లి కాశన్న,జయప్రకాష్, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి పి వహీద్ ఖాన్ ,గౌరవ అద్యక్షులు కందికొండ మోహన్,నీరటి బాలిశ్వర్, ఇద్రీస్ ,గౌస్ పాష, విజయకాంత్, దేవదానం, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, దేవరపాక ప్రభాకర్,జక్కా గోపాల్ ,దేవరపాగ కృష్ణయ్య ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గాంధీ హామీ





**శేరిలింగంపల్లి ఆగస్టు 10 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టియుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్సి 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు ఎల్లేష్, ఖదీర్, షకీల్ , కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణ సాగర్ , శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ: బొజ్జ మహేష్
- హ్యాపీ ఇండిపెండెన్స్ డే అంటూ మెసేజ్ లు ఓపెన్ చేస్తే డబ్బులు మాయం
- ఫోన్ పే గూగుల్ పే రివార్డులపేరుతో సైబర్ మోసం
- కొత్తపుంతలుతొక్కుతున్న సైబర్ నేరగాళ్లు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు11/అక్ష రంన్యూస్:** రోజుకో కొత్త తరహాలో మోసాల కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లతో ప్రజ లు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎ ల్లారెడ్డి పట్టణఎస్ఐ బొజ్జమహేష్ తెలిపా రు ప్రత్యేక రోజుల్లో విషెస్ (శుభాకాంక్షలు) పేరుతో హ్యాపీ ఇండిపెండెన్స్ డే అంటూ మెసేజ్ లు మీకు రివార్డులు వచ్చాయని ఫోన్ పే గూగుల్ పే ద్వారా 1971 రూపా యలు రివార్డువచ్చిందని లింకులు పంపి స్తారని వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఓపెన్ చేయవద్దని సూచించారు మన ఫోన్ లోకి ఎవరు డబ్బులు పంపరని వారు పంపిన లింక్ లు ఓపెన్ చేస్తే మీఅకౌంట్ లో ఉన్న డబ్బులుమాయమవుతాయని హెచ్చరిం చారు రోజురోజుకూ సైబర్ నేరాలు విపరీ తంగా పెరిగిపోతున్నాయని సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమందిఅమాయకప్రజలు మోసపోతున్నారని తెలిపారు చదువుకోని వారితో పాటు చదువుకున్న వారు కూడా ఎంతోమంది సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారని తెలిపారు పోలీసులు ప్రజలకుఎన్నో రకాలుగాఅవగాహన కల్పిం చినా ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేద ని అన్నారు.

# నల్ల వజ్రం కీర్తి పురస్కారం 2024
# అవార్డు అందుకున్న గోలివాడ చంద్రకళ గంగపుత్ర



**జ్యోతి నగర్ ఆగస్టు 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** సామాజిక సేవలో గత 25 సంవత్సరాలుగా మహిళా అభ్యుదయానికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకె రాజేష్ వారిచే, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏసీపీ ప్రతాప్ ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ , సుంకె రాజు నేత , డాక్టర్ గూడ సాయి చందర్ , తారా ఆర్ట్స్ అకాడమీ అవార్డుల కమిటీ గోలివాడ చంద్రకళ గంగపుత్ర కి లినల్ల వజ్రం కీర్తి పురస్కారాన్నిలి ప్రధానం చేయడం జరిగింది. ఎన్ టి పి సి లో ఆదివారం జరిగిన జాతీయ కళోత్సవాలలో ఈ అవార్డు బహుకరించారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ కీర్తి పురస్కారం తనకు లభించడం పట్ల చంద్రకళ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డులు గుర్తింపు కోసం కాదని, మరింత సేవ చేసే ధైర్యాన్ని ఇవ్వడానికేనని అన్నారు. తాము ఇంతకాలం చేసిన కార్యక్రమాలు ప్రజల కోసం చేసామని ఇలాంటి అవార్డులు ఇవ్వడం నిర్వాహకుల గొప్పతనం అని అన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ వలన భద్రాద్రి జిల్లా రైతులకు ఉపయోగం లేదు




- సీతారామ, సీతమ్మ దార ప్రాజెక్టులతో ఒక్క చుక్క నీరు భద్రాద్రి జిల్లాకు రాదు....
- సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా పంట పొలాలకు సాగునీరు అందించాలి....
- భద్రాద్రి జిల్లా ప్రజా ప్రతినిధులు అంతా జిల్లాకు సాగునీరు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.11/ అక్షరం న్యూస్:** సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు ఉపయోగం లేకుండా పోతుందని, చుక్క నీరు కూడా సాగుకు అన్నదని తెలంగాణా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా రైతులు తమ భూములు, పంటలు, అడివి, అడవి జంతువులు పోగొట్టుకున్న సాగునీరు అందకపోవటం బాధాకర మని, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఒక్కతాటిపై కొచ్చి జిల్లాకు సాగునీరు అందే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రాజెక్ట్ హడావుడి ప్రారంభంతో జిల్లా రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లబోతుందని, జిల్లా మంత్రులు గమనించాలని కోరారు. నీళ్లు, నిధులు, నియామకాలు కొట్లాడి సాధించుకున్నాక కూడా కేసీఆర్ ప్రభుత్వం చుక్క నీరు ఇవ్వకుండా ఈ జిల్లా భూములను బీడు భూములుగా మార్చేందుకు కుట్ర చేశారని విమర్శించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ జిల్లా రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా అవసరమైన సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, శనగరపు శ్రీనివాస్ రావు, కోటి నాగేశ్వరరావు, మస్నం వెంకన్న, వనపర్ల జకరయ్య, ఇట్టిబోయన రాజశేఖర్, బొమ్మెన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారు?

**-బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 11 అక్షరం న్యూస్:** కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తారని బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఇంకెప్పుడు ఇస్తారో చెప్పాలని బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ప్రశ్నించారు గ్యారంటీ పథకాలకు రేషన్ కార్డు ఉన్నవారికి ఇస్తామని చెప్పడం సరి కాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను గాలికి వదిలి కేవలం మాటలు మూటలతోనే కాలం వెళ్లదీస్తుందని ఆరోపించారు రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్య తరగతి పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన 3300 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6500 కోట్లు ఉన్నాయని వాటిని రిలీజ్ చేయాలి అన్నారు.

## మాదిగ సంఘాల సదస్సుకు తరలిన నాయకులు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 11 అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషను కల్పించాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ హైదరబాద్ లో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహిస్తున్న మాదిగ సంఘాల సదస్సుకు ఆదివారం పెద్దపల్లి జిల్లా నుండి పలువురు తరలివెళ్లారు. మాదిగ శక్తి వ్యవస్థాప అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో 20 మంది మాదిగ శక్తి కార్యకర్తల బృందం జగ్జీవన్ రామ్ భవన్ సదస్సుకు హాజరయ్యారు హైదరాబాద్ వెళ్లిన వారిలో పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య కొమ్ము జగదీష్ మడిపల్లి మొగిలి మైస అశోక్ ఆశం శంకర్ బొంద్యాల రాజు రామిళ్ల మైసయ్య గొల్లపల్లి రమేష్ శనిగరం వెంకటేష్ కన్నూరి సతీష్ చాట్ల రమేష్ కుక్క మల్లేశం తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**- యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా జనరల్ సెక్రటరీ గా పోటీ చేస్తున్న : గులాం మతీన్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.11/అక్షరం న్యూస్:** ద్యార్థుల ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని, యువతకు ఆదర్శంగా నిలుస్తానని కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గులాం మతిన్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం నియోజకవర్గం ఈ నెల నుంచి జులై 14వ తేదీ మరియు సెప్టెంబర్ 14వ తేది వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో కొత్తగూడెం నియోజకవర్గ నివాసి యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా పోటీ చేస్తున్నానని, కావున యూత్ నాయకులు నన్ను ఆదరించి మి అమూల్యమైన ఓటు నాకు వేయాలని గులాం మతిన్ కోరారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పది సంవత్సరాలుగా పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలు మీద పోరాటం చేశానని, అదే విధంగా విద్యార్థుల కోసం వారి సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని, ఎవరికి ఏమైనా సమస్య వచ్చిన వారికి అండగా నిలుస్తానన్నారు. మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో అధికారంలో లేకపోయినా అధికార పార్టీ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీని నమ్ముకుని నిలిచానని, వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు గర్జన సభకు భారీ యువతను తీసుకొని వెళ్లి సభ విజయ వంతం అవడంతో నేను ఒకడిని అన్నారు. అదే విధంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేసిన పాదయాత్రలో నాతో పాటు భారీగా యూత్ కూడా పాల్గొనడం జరిగిందని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు రేవంత్ రెడ్డి ప్రశంస పత్రం కూడా అందించారని, కేవలం కాంగ్రెస్ పార్టీ అంటే నాకు ఇష్టం అభిమానం,యువత ఆలోచన చేయండి మీకు ప్రతి సమస్యలో తోడుగా ఉంటా, మీకు అండగా నిలుస్తా నన్ను ఆదరించండని మతిన్ కోరారు.